జ్వాల తెలుగు న్యూస్
RNI NO: TELTEL/2023/88524
# మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
25 మార్చి 2026 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 116

# 'చమురు' సెగ




**బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలు..**
**నో స్టాక్ బోర్డుల కలకలం!**
**ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావంపై భయాందోళనలు..**
**కొరత లేదంటున్న సర్కార్..**
**నగరంపై పానిక్ ఎఫెక్ట్!**

**హైదరాబాద్ మార్చి 24:** భాగ్యనగరంలో ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ మేఘాలు దేశీయంగా చమురు నిల్వలపై ప్రభావం చూపుతాయన్న ప్రచారంతో వాహనదారులు బంకుల వద్దకు పోటెత్తారు. బుధవారం తెల్లవారుజాము నుంచే నగరంలోని ప్రధాన సెంటర్లలో కిలోమీటర్ల మేర క్యూ లైన్లు దర్శనమిస్తున్నాయి. పలు చోట్ల 'నో స్టాక్' బోర్డులు వెలవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

**నగరం చుట్టూ భారీ క్యూలు.. ఎక్కడెక్కడంటే?**
చమురు నిల్వలు ఉన్న బంకుల వద్ద వాహనదారుల తాకిడి విపరీతంగా పెరిగింది లక్డీకాపూల్, గచ్చిబౌలి, దిల్‌షుఖ్‌నగర్, అంబర్‌పేట్ ప్రాంతాల్లో రోడ్లపైనే వాహనాలు బారులు తీరాయి. పాతబస్తీ, బహదూర్‌పురా, తాడ్‌బండ్, హస్సన్ నగర్ పరిధిలో పలు బంకులు స్టాక్ లేక బోర్డులు పెట్టాయి.

**ఆటోల అవస్థలు:** సీఎన్‌జీ కొరత కారణంగా పాతబస్తీలోని ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద ఆటో డ్రైవర్లు గంటల తరబడి వేచి చూస్తున్నారు.

**అసలు కారణం ఇదేనా? (మార్కెట్ విశ్లేషణ)**
ప్రస్తుత పరిస్థితికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వల్ల 'హోర్ముజ్ జలసంధి' మూతపడితే చమురు రాక నిలిచిపోతుందన్న వార్తలతో ప్రజలు నిల్వలు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గతంలో .

మిగతా 2లో

దేశ రాజధానిలో...
## బాంబు కలకలం

**మోదీ, అమిత్ షా సహా ప్రముఖులకు ప్రాణహాని !**

**ఢిల్లీ అసెంబ్లీ, మెట్రో స్టేషన్‌లకు బెదిరింపు మెయిల్.. హై అలర్ట్ ప్రకటన**



దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. దేశంలోని అత్యున్నత స్థాయి నేతలను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు మంగళవారం ఒక బెదిరింపు ఈ-మెయిల్ రావడంతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ఈ మెయిల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లతో పాటు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉండటం తీవ్ర సంచలనంగా మారింది.

2

## నేడు అఖిలపక్ష భేటీ..

**పశ్చిమాసియా సెగ...భారత్ అప్రమత్తం!**
**ఇంధన నిల్వల పెంపునకు ప్రధాని మోదీ పిలుపు..**
**యుద్ధం ముదిరితే భయానక పరిస్థితులు తప్పవు**

పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్త ఆందోళనకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో, నెలకొన్న పరిస్థితులపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. ఇరాన్ సంక్షోభం మరియు యుద్ధ మేఘాల వల్ల ఏర్పడే దీర్ఘకాలిక ప్రభావాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభలను అప్రమత్తం చేశారు. సోమవారం లోక్‌సభలో, మంగళవారం రాజ్యసభలో ఆయన ఈ అంశంపై కీలక ప్రసంగం చేశారు.



2



2

## 'సుప్రీం' సంచలన తీర్పు!

**మతం మారితే 'ఎస్సీ' హోదా చెల్లదు**
**క్రైస్తవం స్వీకరిస్తే ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టం వర్తించదు**
**ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన ధ్వజపీఠం**



విజయవాడలో...
## టెర్రర్ కలకలం

**'హైదరాబాద్ యువతి' హనీట్రాప్?**
**ముగ్గురు యువకులు అరెస్ట్..**
**సోషల్ మీడియాలో 'జిహాదీ' పోస్టులు..**
**ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ మెరుపు దాడి!**

**విజయవాడ మార్చి 24:** శాంతియుతమైన బెజవాడ నగరంలో ఉగ్రవాద నీడలు ముసురుకున్నాయి. విదేశీ ఉగ్రవాద సంస్థల భావజాలానికి ఆకర్షితులై, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ నెట్‌వర్క్ వెనుక హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి కీలక పాత్ర పోషించినట్లు తేలడంతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి.

**ఆపరేషన్ 'వించిపేట, భవానీపురం'**
కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలతో రంగంలోకి దిగిన స్టేట్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, గత కొంతకాలంగా సోషల్ మీడియాపై డేగ కన్ను వేసింది. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడు.
ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెట్టడం, యువతను రెచ్చగొట్టేలా సందేశాలు పంపడం. వీరి నివాసాల్లో సోదాలు చేసిన పోలీసులు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

**ముగ్గురు 'శిష్యులు'.. ఒకే ఒక్క 'గురువు'!**
ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. ఈ ముగ్గురు యువకులను ఉగ్రవాదం వైపు మళ్లించడంలో హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ కీలక సూత్రధారి అని తెలుస్తోంది. సోషల్ మీడియా ద్వారా ఈమె యువకులను సంప్రదించి, విదేశీ ఉగ్రవాద సిద్ధాంతాలతో

మిగతా 2లో

'ఆరు గ్యారంటీలు' వర్సెస్
## 'కేంద్ర నిధులు'

**సీతక్క వర్సెస్ మహేశ్వర్ రెడ్డి!**
**గాడ్సే భక్తులకు గాంధీ గురించి మాట్లాడే అర్హత లేదు**
**బీజేపీపై మంత్రి వాకిటి శ్రీహరి నిప్పులు!**



**హైదరాబాద్ మార్చి 24:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికయ్యాయి. ఆరు గ్యారంటీల అమలుపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన విమర్శలను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమర్థవంతంగా తిప్పికొట్టారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై బీజేపీ నేతలను నిలదీస్తూ సభలో వాడీవేడి చర్చ సాగింది.

**మహేశ్వర్ రెడ్డి విమర్శలు:** "మహిళలను మోసం చేస్తున్నారు" బడ్జెట్ చర్చలో భాగంగా బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు వికలాంగులు, వితంతువుల పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం మాట దాటవేస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి కేంద్రం భారీగా నిధులు ఇస్తోందని, దమ్ముంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంత్రులు అనవసరంగా కేంద్రాన్ని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు.

**మంత్రి సీతక్క పదునైన కౌంటర్:**
"15 లక్షల హామీ ఏమైంది?" మహేశ్వర్ రెడ్డి ఆరోపణలకు మంత్రి సీతక్క తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు నల్లధనం ఎక్కడ?: "విదేశాల నుంచి నల్లధనం

మిగతా 2లో

## మత మార్పిడి 'ట్రాప్'కు సుప్రీం చెక్

**రాంచందర్‌రావు హర్షం!**
**నిజమైన దళితులకు ఇక న్యాయం..**
**ప్రలోభాల పర్వానికి తెరపడినట్లేనన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు!**

2



# జగిత్యాలలో వీడని ఉత్కంఠ !

**జీవన్‌రెడ్డి 'మార్చి 25' డెడ్‌లైన్..**
**బుజ్జగింపులు విఫలమేనా?**
**నేడే ముఖ్య అనుచరులతో భేటీ..**
**43 ఏళ్ల కాంగ్రెస్ బంధానికి వీడ్కోలు పలికే దిశగా సీనియర్ నేత!**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో పెను తుపాను చెలరేగింది. పార్టీ పట్ల అసంతృప్తితో రాజీనామా ప్రకటించిన సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం జగిత్యాలలోని జీవన్‌రెడ్డి నివాసానికి వెళ్లిన పీసీసీ చీఫ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సుమారు అరగంట పాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

2

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
బుధవారం 25-03-2026

## 'చమురు' సెగ

ఆయిల్ కంపెనీలు డీలర్లకు క్రెడిట్ ఇచ్చేవి. కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో 'డబ్బులు చెల్లిస్తేనే స్టాక్' అనే నిబంధన పెట్టడంతో, నగదు కొరత ఉన్న డీలర్లు చమురు కొనలేక బంకులు మూసివేస్తున్నారు.

**ప్రభుత్వం క్లారిటీ: "ఆందోళన వద్దు.. నిల్వలు పుష్కలం"**
పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు భరోసా ఇచ్చాయి:
**రాష్ట్ర ప్రభుత్వం:** "తెలంగాణలో సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. వాహనదారులు అనవసరంగా కంగారు పడి బంకుల వద్ద క్యూ కట్టొద్దు" అని సూచించింది.
**కేంద్ర పెట్రోలియం శాఖ:** దేశవ్యాప్తంగా ఇంధన సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేవని, 'పానిక్ బయింగ్' (భయంతో కొనడం) వల్లనే కృత్రిమ కొరత కనిపిస్తోందని వెల్లడించింది.
**వాహనదారులకు సూచనలు**
అవాస్తవాలను నమ్మి అనవసరంగా పెట్రోల్ నిల్వ చేయవద్దు.
బంకుల వద్ద భారీ క్యూల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి, అధికారులకు సహకరించండి. ప్రభుత్వం అధికారికంగా ఇంధన రేషన్ ప్రకటించలేదు, సరఫరా నిరంతరాయంగా సాగుతోంది

## మత మార్పిడి 'ట్రాప్'కు సుప్రీం చెక్

**హైదరాబాద్: మార్చి 24:** మతం మారిన దళితులకు ఎస్సీ హోదా వర్తించదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఘనంగా స్వాగతించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ తీర్పు సామాజిక న్యాయానికి నిలువుటద్దమని అభివర్ణించారు.

**రాంచందర్‌రావు వ్యాఖ్యల్లోని ముఖ్యాంశాలు:**
హక్కుల పరిరక్షణ: మతం మారిన తర్వాత కూడా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మరియు ఇతర రాజ్యాంగపరమైన హక్కులను అనుభవిస్తున్న ప్రస్తుత గందరగోళ పరిస్థితికి సుప్రీంకోర్టు ముగింపు పలికిందని ఆయన పేర్కొన్నారు. "ఈ తీర్పుతో ప్రలోభాలకు గురిచేసి, అమాయక ప్రజలను మత మార్పిడుల వైపు మళ్లించే శక్తులకు గట్టి చెక్ పడింది" అని వ్యాఖ్యానించారు.
**నిజమైన లబ్ధిదారులకే ప్రాధాన్యత**: మతం మారకుండా తమ మూలాలను కాపాడుకుంటున్న నిజమైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇకపై పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాంచందర్‌రావు అభిప్రాయం ప్రకారం, ఈ తీర్పు కేవలం న్యాయపరమైన నిర్ణయం మాత్రమే కాదని, ఇది క్షేత్రస్థాయిలో సామాజిక సమతుల్యతను కాపాడుతుంది. ముఖ్యంగా ఎస్సీ సర్టిఫికేట్‌ను అడ్డం పెట్టుకుని అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేసే ధోరణికి ఇది అడ్డుకట్ట వేస్తుందని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును బీజేపీ రాజకీయంగా మరియు సిద్ధాంతపరంగా తమకు అనుకూలంగా మలుచుకుంటోంది. మత మార్పిడిలకు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటానికి ఈ తీర్పు ఒక 'నైతిక విజయం' అని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

### 'ఆరు గ్యారంటీలు' వర్సెస్ 'కేంద్ర నిధులు'

తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైంది? పెట్రోల్ రూ.50కే ఇస్తామన్నారు.. ఇప్పుడెంత ఉందో చూశారా?" అని ప్రశ్నించారు. గత 12 ఏళ్లుగా రాష్ట్రానికి ఒక్క జాతీయ ప్రాజెక్టు కూడా ఇవ్వలేదని, విభజన హామీలను కేంద్రం తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. బడా పారిశ్రామికవేత్తలకు 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్రం, రైతులకు మాత్రం రూపాయి చేయలేదని విమర్శించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ సంకల్పమని, ఇప్పటికే 4.70 లక్షల మంది మహిళలు వ్యాపారాలు ప్రారంభించారని వివరించారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ, తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా? రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు.. నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా?"
--- సీతక్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి

**గాంధీ వర్సెస్ గాడ్సే: వాకిటి శ్రీహరి ధ్వజం**
అసెంబ్లీలో మంత్రి వాకిటి శ్రీహరి బీజేపీ సిద్ధాంతాలపై విమర్శలు గుప్పించారు. "ప్రపంచ దేశాలన్నీ మహాత్మా గాంధీకి మోకరిల్లుతుంటే, ఆయన్ని చంపిన గాడ్సేను పొగిడే వ్యక్తులు బీజేపీలో ఉండటం విడ్డూరం. గాడ్సే గొప్పవాడు ఎలా అవుతాడో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. ఆనాడు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని ఎద్దేవా చేశారు.
ఇందిరమ్మ ఇళ్లు: రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కడుతున్నామని ప్రభుత్వం వెల్లడి.
సన్నవడ్ల బోనస్: రైతులకు సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని గుర్తు చేసిన మంత్రి.
బీజేపీ వైఫల్యం: గత 10 ఏళ్లుగా కేంద్రం పెన్షన్లు ఎందుకు పెంచలేదని సీతక్క ప్రశ్న.

## విజయవాడలో టెర్రర్ కలకలం

బయటకు వస్తున్నాయి. ఈ ముగ్గురు యువకులను ఉగ్రవాదం వైపు మళ్లించడంలో హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ కీలక సూత్రధారి అని తెలుస్తోంది. సోషల్ మీడియా ద్వారా ఈమె యువకులను సంప్రదించి, విదేశీ ఉగ్రవాద సిద్ధాంతాలతో వారిని ప్రభావితం చేసినట్లు సమాచారం. విజయవాడలో అరెస్టులు జరగగానే, అప్రమత్తమైన ఆ మహిళ హైదరాబాద్ నుంచి అదృశ్యమైంది. ఆమె కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.
**దర్యాప్తులో కీలకాంశాలు:** ప్రస్తుతం నిందితులను రహస్య ప్రదేశంలో విచారి స్తున్న అధికారులు కింది అంశాలపై దృష్టి సారించారు:
**విదేశీ లింకులు:** వీరికి ఏ అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి?
**ఆర్థిక మూలాలు:** వీరి ఖాతాల్లోకి విదేశాల నుంచి లేదా అనుమానాస్పద సంస్థల నుంచి నిధులు అందాయా?
**స్లీపర్ సెల్స్:** విజయవాడలో ఇంకా ఎంతమంది యువకులు వీరి ప్రభా వానికి లోనయ్యారు?
**అప్రమత్తంగా ఉండండి!**
ఈ ఘటన నేపథ్యంలో సోషల్ మీడియా వాడకంపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని పోలీసులు కోరుతున్నారు. యువతను తప్పుదోవ పట్టించే 'హనీ ట్రాప్' లేదా'ఐడియాలజికల్ ట్రాప్'ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

## జగిత్యాలలో వీడని ఉత్కంఠ

జగిత్యాల మార్చి 24:
తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో 'బిగ్ వికెట్' పడబోతోందా? జగిత్యాల కోటలో దశాబ్దాల పాటు కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన టి. జీవన్‌రెడ్డి తన 43 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి స్వస్తి పలకనున్నారా? అంటే 'అవును' అనే సమాధానాలే వినిపిస్తున్నాయి. మంగళవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జరిపిన రాయబారం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. నేడు (బుధవారం, మార్చి 25) తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు జీవన్‌రెడ్డి స్పష్టం చేయడం కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతోంది.
**ఏం జరిగింది? (ఇన్సైడ్ స్టోరీ)**
మంగళవారం జగిత్యాలలోని జీవన్‌రెడ్డి నివాసానికి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ వెళ్లారు. "మీరు పార్టీకి మూలస్తంభం.. రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకోండి" అని నేతలు కోరారు."గత 20 నెలలుగా నన్ను మానసిక వేదనకు గురిచేశారు. నా ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి పార్టీలో కొనసాగలేను" అని ఆయన తెగేసి చెప్పారు.నేతలు వెళ్లిన కొద్దిసేపటికే జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీలో ఇదే నా చివరి రోజు" అని ప్రకటించడం చర్చనీయాంశమైంది.
**అసలు కారణం: 'ఫిరాయింపు' నేతతో విభేదాలు**
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం, తన వర్గాన్ని పక్కన పెట్టడంపై జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. "నిబద్ధత కలిగిన కార్యకర్తలను కాదని, ఫిరాయింపుదారులకు పెద్దపీట వేయడం రాహుల్ గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధం" అని ఆయన ధ్వజమెత్తారు.
నేటి షెడ్యూల్: జగిత్యాల వేదికగా భారీ భేటీ
సమయం: బుధవారం ఉదయం.
కార్యక్రమం: నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, అనుచరులు, కార్యకర్తలతో సమావేశం.
నిర్ణయం: కాంగ్రెస్‌కు అధికారికంగా రాజీనామా సమర్పించి, తదుపరి ఏ పార్టీలోకి వెళ్లాలి (బీఆర్ఎస్ వైపు మొగ్గు ఉన్నట్లు ప్రచారం) అనే అంశంపై స్పష్టతనివ్వనున్నారు.
దక్షిణాది గళం: నియోజకవర్గాల పునర్విభజనపై మహేశ్ కుమార్ హెచ్చరిక
మరోవైపు, కేంద్రం తీసుకురాబోయే నియోజకవర్గాల పునర్విభజనపై మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కేంద్రం 50% సీట్లు పెంచుతామని చెబుతున్నా, రాష్ట్రాల మధ్య సమానత్వం దెబ్బతినకూడదు. దీనిపై కాంగ్రెస్ పోరాడుతుంది." జీవన్‌రెడ్డి రాజీనామా చేస్తే అది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు భారీ దెబ్బే. ఒకవేళ ఆయన బీఆర్ఎస్‌లో చేరితే, ఆ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## దేశ రాజధానిలో బాంబు కలకలం

**న్యూఢిల్లీ మార్చి 24:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. దేశంలోని అత్యున్నత స్థాయి నేతలను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు మంగళవారం ఒక బెదిరింపు ఈ-మెయిల్ రావడంతో భద్రతా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ఈ మెయిల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లతో పాటు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉండటం తీవ్ర సంచలనంగా మారింది.
**అప్రమత్తమైన భద్రతా బలగాలు:**కేవలం ప్రముఖులే కాకుండా, ఢిల్లీ అసెంబ్లీ భవనం మరియు విధాన సభ మెట్రో స్టేషన్‌లను కూడా పేల్చివేస్తామని ఆ మెయిల్‌లో దుండగులు హెచ్చరించారు. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా సిబ్బంది బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్‌తో రంగంలోకి దిగారు. అసెంబ్లీ పరిసర ప్రాంతాలతో పాటు మెట్రో స్టేషన్లను అణువణువూ గాలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతం మొత్తం భద్రతా బలగాల పహారాలో ఉంది.
**బడ్జెట్ వేళ ఉద్రిక్తత:**ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న రోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఉద్రిక్తతల మధ్యే సీఎం రేఖా గుప్తా అసెంబ్లీకి చేరుకున్నారు. "ఇలాంటి బెదిరింపులకు తాము భయపడే ప్రసక్తే లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతాయి" అని డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ స్పష్టం చేశారు. పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.
**దర్యాప్తు ముమ్మరం:**ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? దీని వెనుక ఉన్న శక్తులెవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ క్రైమ్ పోలీసులు మెయిల్ యొక్క ఐపీ అడ్రస్ ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు.

## నేడు అఖిలపక్ష భేటీ..

న్యూఢిల్లీ మార్చి 24: పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్త ఆందోళనకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో, నెలకొన్న పరిస్థితులపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. ఇరాన్ సంక్షోభం మరియు యుద్ధ మేఘాల వల్ల ఏర్పడే దీర్ఘకాలిక ప్రభావాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభలను అప్రమత్తం చేశారు. సోమవారం లోక్‌సభలో, మంగళవారం రాజ్యసభలో ఆయన ఈ అంశంపై కీలక ప్రసంగం చేశారు.
**కోవిడ్ తరహాలోనే సంసిద్ధత అవసరం**
పశ్చిమాసియా సంక్షోభం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాదని, ప్రపంచ దేశాలన్నింటిపై దీని ప్రభావం ఉంటుందని ప్రధాని హెచ్చరించారు. "మనం గతంలో కోవిడ్ మహమ్మారిని ఏ విధంగానైతే ఐక్యంగా, వ్యూహాత్మకంగా ఎదుర్కొన్నామో.. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లకు కూడా అంతే ధీటుగా సిద్ధంగా ఉండాలి" అని మోదీ పిలుపునిచ్చారు.
**ఇంధన భద్రతపై భారీ ప్రణాళిక**
యుద్ధం వల్ల అంతర్జాతీయంగా ఎనర్జీ సంక్షోభం ఏర్పడే ముప్పు ఉందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అధిగమించేందుకు భారత్ తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉంది. దీనిని త్వరలోనే 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇంధన రవాణాలో స్వయం సమృద్ధి సాధించేందుకు, ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 70 వేల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాకు అన్ని వనరుల నుంచి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు.
**శాంతి మంత్రం.. హోర్ముజ్ జలసంధిపై వినతి**
యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే శాంతి నెలకొంటుందని భారత్ బలంగా నమ్ముతోందని ప్రధాని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధి ను ఓపెన్ చేయాలని ఆయన కోరారు. ఒకవేళ ఈ ఉద్రిక్తతలు సుదీర్ఘ కాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు భయానక పరిస్థితులు తప్పవని హెచ్చరించారు.

## సుప్రీం సంచలన తీర్పు!

**న్యూఢిల్లీ మార్చి 24:** కుల హోదా మరియు మత మార్పిడి అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. షెడ్యూల్డ్ కులాలరిజర్వేషన్లు మరియు హోదా కేవలం హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన దళితులకు మాత్రమే పరిమితమని స్పష్టం చేసింది. ఒక దళిత వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారితే, ఆ క్షణమే సదరు వ్యక్తి తన ఎస్సీ హోదాను కోల్పోతారని కోర్టు తేల్చి చెప్పింది.జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు ఇచ్చింది
అర్హత ఎవరికి?: రాజ్యాంగ నిబంధనల ప్రకారం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాల్లో ఉన్నవారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులు. క్రైస్తవం లేదా ఇతర మతాలకు మారిన దళితులు ఎస్సీ సర్టిఫికేట్ ఆధారంగా ప్రయోజనాలు పొందలేరు. మతం మారిన వ్యక్తిపై ఎవరైనా వివక్ష చూపినా, అది ఎస్సీ-ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద నేరం కాదని కోర్టు స్పష్టం చేసింది.
**కేసు నేపథ్యం: పాస్టర్ చిందాడ ఆనంద్ వర్సెస్ రామిరెడ్డి**
ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి పాస్టర్ చిందాడ ఆనంద్ తనను అక్కాల రామిరెడ్డి అనే వ్యక్తి కులం పేరుతో దూషించాడని ఎస్సీ-ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేశారు. రామిరెడ్డి ఈ కేసుపై ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో ఆనంద్ క్రైస్తవ మతాన్ని స్వీకరించి, పాస్టర్‌గా కొనసాగుతున్నట్లు తేలింది. జస్టిస్ ఎన్. హరినాథ్ ఈ కేసులో కీలక తీర్పునిస్తూ.. క్రైస్తవ మతాన్ని ప్రచారం చేస్తున్న వ్యక్తి ఎస్సీ హోదాను కలిగి ఉండలేరని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ చెల్లదని కొట్టివేశారు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టుకు వెళ్లగా, అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు నిర్ణయాన్ని సమర్థిస్తూ నేడు తుది తీర్పునిచ్చింది.
**ఎందుకు ఈ తీర్పు?**
"ఒక వ్యక్తి తన ఇష్టప్రకారం మతాన్ని మార్చుకున్నప్పుడు, ఆ మతంలోని సిద్ధాంతాలను అంగీకరించినట్లే లెక్క. క్రైస్తవం వంటి మతాల్లో అధికారికంగా కుల వ్యవస్థ లేనందున, అక్కడ ఎస్సీ హోదా చెల్లదు."ఈ తీర్పు దేశవ్యాప్తంగా మత మార్పిడి చేసుకున్న వేలాది మంది ఎస్సీ హోదా దారులపై ప్రభావం చూపనుంది. ముఖ్యంగా ఎస్సీ సర్టిఫికేట్‌తో లబ్ధి పొందుతున్న వారి విషయంలో ఇది పెను మార్పులకు దారితీయవచ్చు.

## చేగుంట లాజిక్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్17 వ సంవత్సరం లో వెళ్లిన సందర్భంగా ఇక్కడికి వచ్చిన పిల్లలకు మంచిగా నేర్పించండి

### చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్

### పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఉపసర్పంచ్ మహ్మద్ రఫీక్

**చేగుంట మార్చ్ 24 మెదక్ టూ డే న్యూస్** చేగుంట మండల కేంద్రంలోలాజిక్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థపాకుడు షైక్ ఆరిఫ్ 16 ఏటా పూర్తి చేసుకుని 17 ఏటా అడుగు పెడుతున్న సందర్భంగా అక్కడికి వచ్చిన అతిథులు మాట్లాడుతూ చేగుంటలో ఇంత మంచి ఇన్స్టిట్యూట్ ఉన్నది పిల్లలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరియు వ్యవస్థాపకుడు ఆరిఫ్ మాట్లాడుతూ మా యొక్క ఇన్స్టిట్యూట్ లో ఎంతో మంది సాంకేతికవిద్య పరిజ్ఞానం పైన విద్య నేర్పిస్తూ ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ విద్యతో ఫోటోపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్ది. చేగుంటతో పాటుశంకరంపేట్, నర్సింగ్, మాసాయిపేట,మండలంలో స్థాపించబడిన కంపెనీ లో కంప్యూటర్ ఆపరేటర్ గా జాబ్ చేస్తున్న విద్యార్థులను చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది అని గర్వాంగా తెలియజేసాడు. ఈ సమ్మర్ క్యాంపులో పిల్లల్ని మా ఇన్స్టిట్యూట్ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట నూతనంగా ఏనుకున్న పాలక వర్గ సభ్యులు అకుల సుకెందర్,ఎలేష్ , కాంగ్రెస్ నాయకులు సతీష్, ఉప సర్పంచ్ రఫీక్, వార్డ్ మెంబెర్స్, బ్రిలియంట్ స్కూల్ కరెస్పాండెంట్ డి.కృష్ణకుమార్, కట్ట శ్రీనివాస్, చిట్టబోయిన శ్రీనివాస్, పోలబోయిన సురేష్, గుండ్ల సంపత్ చేగుంట మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్, చేగుంట మజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,తెరాస నాయకులు డిష్ రాజు, మహమ్మద్ అలీ, తెరాస మండల్ యూత్ ప్రెసిడెంట్ అన్నం రవి, అయిత పరంజోతి, వడియారం గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, చేగుంట కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ అతని చిన్న నాటి మిత్రుబృందం,పూర్య విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





# బొంతపల్లి వీరభద్రుడికి పోటెత్తిన కానుకలు

## 118 రోజుల్లో 17 లక్షల ఆదాయం

**గుమ్మడిదల మార్చి: 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 118 రోజులకు గాను భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకలను ఆలయ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో లెక్కించారు.

**ఆదాయ వివరాలు:**

దేవస్థానానికి వచ్చిన మొత్తం ఆదాయం రూ. 17,67,102/- గా అధికారులు వెల్లడించారు. ఇందులో:

సాధారణ హుండీ ద్వారా: రూ. 16,96,418/-

అన్నదాన హుండీ ద్వారా: రూ. 70,684/- ఆదాయం సమకూరింది.

పర్యవేక్షణ మరియు పాల్గొన్న ప్రముఖులు:

ఈ లెక్కింపు ప్రక్రియను ఆలయ ఇన్‌స్పెక్టర్‌గా వ్యవహరిస్తున్న నాచారం ఈవో రంగాచారి , ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్ గుప్తా దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి గారు, మాజీ ధర్మకర్తలు భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, పూజారి కృష్ణ, పొన్నబోయిన రాజు, శ్రీమతి ఆశ, మండల శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు కుమార్ గౌడ్, గిద్దె విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, హుస్సేన్ సత్యం సేవా సంస్థ, లలితా సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.పోలీస్ సిబ్బంది సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భద్రతను పర్యవేక్షించగా, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది ఈ లెక్కింపులో చురుగ్గా పాల్గొన్నారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు అధికారులు తెలిపారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..

### నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే మా లక్ష్యం

### లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి..

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు మార్చి :24(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలతో పాటు.. గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయని.. ఇందుకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుమ్మడిదలలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**గుమ్మడిదల మార్చి 24:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియను పరిశీలించడంతో పాటు నల్లవల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాన్ని సందర్శించి లబ్ధిదారుతో మాట్లాడారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.ముందుగా గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలు, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించి అక్కడి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా అందించవచ్చని తెలిపారు. నెట్‌వర్క్, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై ఆరా తీసి, అవసరమైన అన్ని ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తదనంతరం నల్లవల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి ఇంటి నిర్మాణ నాణ్యత, అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరిగాయా అని ఆరా తీసి, ఇల్లు చక్కగా నిర్మించుకున్నందుకు లబ్ధిదారును అభినందించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవిత ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. పిమ్మట గుమ్మడిదల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి, సిఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పైతహసిల్దార్‌తోచర్చించి వివరాలు తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేలా కృషి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసిల్దార్ పరమేశ్వర్, నల్లవల్లి సర్పంచ్ రాణి సురేష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పాల్గొన్నారు.





# కేంద్రీయ విద్యాలయంలో మార్చి నెలాఖరుకు పనులన్నీ పూర్తి కావాలి

**చిత్తూరు , మార్చి 24** కేంద్రీయ విద్యాలయంలో మౌలిక సదుపాయాలు, ఇతర పనులన్నీ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి తరగతులు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఇరువారంలో కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భవనంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనం లోపల, బయట జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. ఇంటర్నల్ రోడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పిల్లల ఆట స్థలంలో ప్లే ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదులను, మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లలో ఇండియన్, వెస్టర్న్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, యూరినల్స్ కు ప్రత్యేకంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. తరగతి గదిలో తగిన లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, భవనం వెలుపల లైటింగ్ సామర్థ్యం పెంచాలన్నారు. అనంతరం అడ్మిషన్లు జరుగుతున్న తీరును పరిశీలించారు. అడ్మిషన్లు ఏ ఏ తరగతికి చేస్తున్నారు, అడ్మిషన్ ప్రక్రియ ఎలా ఉంది, ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు అని ప్రిన్సిపాల్ రూథర్ తో ఆరా తీశారు. బోధన విషయంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆశయాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, విద్యా బోధనలో ఎలాంటి లోటు ఉండరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, నగర పాలక ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**చేగుంట మార్చ్ 24 మెదక్ టుడే న్యూస్** చేగుంట పోలీసులు టిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని ముందస్తు సమాచారంతో అరెస్టు చేసి చేగుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, యూత్ అధ్యక్షుడు అన్నం రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కుర్ర లక్ష్మీనారాయణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సోమ సత్యనారాయణ, జర్నల్ సింగ్




లను అరెస్టు చేశారు.

# చేగుంట మండలం ముదిరాజ్ బంధువులకు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక




**చేగుంట మార్చి 24 మెదక్ టుడే న్యూస్**చేగుంట మండల పరిధిలోని బోనాల గ్రామంలో జరుగుతున్న, శ్రీశ్రీశ్రీ పురూర వంశ ముదిరాజ్ కులదేవత పెద్దమ్మ దేవత 5వ వార్షికోత్సవము,అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్




మహాసభ ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్ బోనాల గ్రామ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దేశబోయిన అశోక్ ముదిరాజ్ నర్ర గణేష్ ముదిరాజ్ అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు

ఈ ఆహ్వాన పత్రికను అందుకున్న వారిలో,చేగుంట మండల ప్రధాన కార్యదర్శి బోండ్ల నర్సింలు ముదిరాజ్ కాశబోయిన మహేష్ ముదిరాజ్ చిట్టోజుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గిర్కల పరుశరాములు ముదిరాజు రెడ్డిపల్లి మంద రామకృష్ణయ్య ముదిరాజ్ ఉప్పరి మురళి ముదిరాజ్ మంద సత్యనారాయణ ముదిరాజ్ బోయిని యాదగిరి ముదిరాజ్ తలారి శ్రీనివాస్ ముదిరాజ్ ఇబ్రహీంపూర్ గంగయ్య ముదిరాజ్ పాల్గొన్నారు

# జిల్లా స్థాయికి నలుగురు విద్యార్థుల ఎంపిక

**చేగుంట మార్చి 24 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల స్థాయి క్రీడల పాఠశాల ప్రవేశ పరీక్ష సంబంధించి మూడవ, నాల్గవ తరగతి విద్యార్థులు ఆరుగురు హాజరు కావడం జరిగింది. అందులో నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పిడి శారద తెలిపారు. జిల్లాస్థాయిలో మార్చి 30న ఎంపిక ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, పిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ నుండి భీమా చెక్కు అందజేత




**చేగుంట,మార్చి,24,మెదక్ టుడే న్యూస్:**నిజాంపేట్ మండలం నస్కల్ గ్రామానికి చెందిన రామిండ్ల యాదగిరి అనారోగ్యంతో మరణించడం జరిగింది. అందుకు గాను నామిని అయినా భార్య రేణుక గారికి మండల హెడ్ కానిస్టేబుల్ శ్రీ పరశురామ్ గౌడ్ మరియు స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీ లక్ష్మ గౌడ్ చేతుల మీదుగా 6,00,000 లక్షల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది. రామిండ్ల యాదగిరి ప్రీమియం 60,000/- ప్రీమియం కట్టిన నాలుగు నెలలకి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 6,00,000/- బీమా మొత్తాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ డీజిఎం శ్రీ నరేందర్ సార్, బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్స్ రవీందర్, వెంకటేష్, రజనీకాంత్, రాకేష్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ దేవి,యాదగిరి,కుమ్మరి నర్సింలు,మురళి, సేల్స్ ఆఫీసర్స్ అజయ్, జయరాజు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే .. ప్రభుత్వ ధ్యేయం

### అభివృద్ధిలో ముందుకు
### కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక
### చెక్కులు అందజేసిన
### మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

**పాపన్నపేట,మార్చి,24, మెదక్ టుడే న్యూస్:**పేద ప్రజల సంక్షేమమే



రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మంగళవారం పొడ్చన్ పల్లి గ్రామంలో 48 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పాపన్నపేట లోని ఓ వేడుక మందిరంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, అభివృద్ధిలో మెదక్ నియోజకవర్గాన్ని ముందు ఉంచుతానని అన్నారు., తహసీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,హౌసింగ్ పీడీ మాణిక్యం,డీఈ ప్రసన్న,ఏఈ అరుణ్ ప్రసాద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,పాపన్నపేట,పొడ్చన్ పల్లి, కుర్తివాడ సర్పంచులు పావని నరేందర్ గౌడ్,ఏసు ,నాయకులు ప్రభాకర్ రెడ్డి,శెట్టి శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి, సత్య గౌడ్,ముసేట్టి కిష్టయ్య, గౌస్,ఖలీమ్,నాని,సూఫి,ప్రేమ్ రాథోడ్ ,సద్దామ్ హుస్సేన్ దోసని సంగమేశ్వర్, సుంకర శివయ్య, పాల్గొన్నారు.

# చిన్న పోలి రెడ్డిని అరెస్టు చేయడం దారుణం

**బద్వేలు, మార్చి 24:** బద్వేల్ జెడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి నీ అరెస్టు చేసి బద్వేల్ సబ్ జైల్లో పెట్టడం దారుణమైన చర్యని వైయస్సార్ కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను టార్గెట్ చేసి ఏదో ఒక వంకతో అక్రమ కేసులు బనాయించి జైలలో పెడుతున్నారని విమర్శించారు. జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డిని జైలులో పెట్టి దాదాపు 20 రోజులు గడిచిపోయింది అని అన్నారు. కూటమి ప్రభుత్వం కేవలము వైఎస్ఆర్సిపి నాయకులను ముఖ్యంగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారిని ఎప్పుడో పాత కేసులు బయటికి తీసి నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణం అని విమర్శించారు. ఎప్పుడూ రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉండదు అని, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ లో కొన్ని పద్ధతులు ఉంటాయి, ఆ పద్ధతులు పాటించకుండా అన్యాయంగా అరెస్ట్ చేయడం జరిగింది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి బిజవేముల రామసుబ్బారెడ్డి, జిల్లా వైద్య విభాగ కార్యదర్శి దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

### పటాన్చెరు శాసనసభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు మార్చి : 24(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అవసరమైన పక్షంలో ఉద్యమాలకు సైతం సిద్ధమని పటాన్చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సంఘం సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాగనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీలర్ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, ప్రతి రేషన్ డీలర్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, ఎంఎల్ఎస్ పాయింటలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, కరోనా సమయంలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు తిరిగి రేషన్ దుకాణాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.





# అమీన్పూర్లో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల 'జప్తు' డ్రామా?

### లాలాబాయ్ కాలనీలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణం!

**అమీన్పూర్: మార్చి : 24(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. లాలాబాయ్ కాలనీ ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఒక భవనాన్ని గతంలో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు జప్తు చేసి, పనులను నిలిపివేసినట్లు ప్రకటించారు. అయితే, అధికారులు వెళ్లిన కొద్ది రోజులకే సదరు నిర్మాణదారుడు మళ్లీ పనులను ప్రారంభించి, యథేచ్ఛగా నిర్మాణాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం.




**ముడుపుల మత్తులో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం?**

అధికారికంగా జప్తు చేసిన భవనంలో మళ్లీ పనులు ఎలా జరుగుతున్నాయని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు అందాల్సిన 'ముడుపులు' అందడం వల్లే వారు మౌనంగా ఉన్నారని, అందుకే నిర్మాణదారుడు నిబంధనలను బేఖాతరు చేస్తూ పనులు జరుపుతున్నారని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల కళ్లు కప్పేందుకే అధికారులు ఇలాంటి జప్తు నాటకాలు ఆడుతున్నారా? అని స్థానికులు నిలదీస్తున్నారు.

**నిబంధనలు తుంగలో.. పట్టించుకోని అధికారులు!**

ప్రధాన రహదారిపై ఇష్టారాజ్యంగా భవనాన్ని నిర్మిస్తుంటే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జప్తు చేసిన భవనంలో మళ్లీ నిర్మాణాలు జరపడం చట్టరీత్యా నేరమని తెలిసినా, అధికారుల అండదండలతోనే ఈ పనులు సాగుతున్నట్లు స్పష్టమవుతోంది.

**ఉన్నతాధికారుల స్పందన కోరుతున్న కాలనీ వాసులు**

ఈ అక్రమ నిర్మాణంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. జప్తు చేసిన భవనంలో పనులు ఎలా సాగుతున్నాయో విచారణ జరిపి, అక్రమాలకు సహకరిస్తున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ హవానా ప్రారంభం

**పటాన్ చెరు మార్చి: 24(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ హవానా-2026 మంగళవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యం అనుభూతులతో స్ఫూర్తిని రగిల్చే ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహిస్తోంది. అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, అవకాశాల సరిహద్దులను పునర్నిర్వచించడానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తోడ్పడుతోంది.ప్రారంభోత్సవంలో కాగ్నిటివ్ బోటిక్స్ చైర్మన్ ఉదయ కుమార్ దింత్యాల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి పరిశ్రమలను తీర్చిదిద్దడంలో సాంకేతికతకున్న పరివర్తన శక్తిని నొక్కిచెబుతూ, స్పష్టత, లక్ష్యంతో సమస్యలను పున:సృష్టించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. యాడ్ఆన్ మో సహ వ్యవస్థాపకుడు శ్రావంత్ గాజుల ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొని, కీలకమైన వ్యవస్థాపక అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థులు కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వచ్చి, సమస్య పరిష్కారంపై దృష్టి సారించి, అర్థవంతమైన వృత్తిపరమైన నెట్ వర్కులను నిర్మించుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి పాల్గొనగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేని స్వాగతోపన్యాసం చేశారు. జీ-ఎలక్ట్రా ఉపాధ్యక్షుడు ఏ.వేణుగోపాల్ స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించగా, సంయుక్త కార్యదర్శి కె.శ్రావ్య వందన సమర్పణ చేశారు. సహ నిర్వాహకురాలు డాక్టర్ డి.అనిత, జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం.గౌరీశంకర్ లతో కలిసి అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు. హవానా-2026లో రోబో రేస్, రోబో సాకర్, ప్రాజెక్టు ఎక్స్ పో, హ్యాకథాన్, కోడథాన్ వంటి విభిన్న రకాల పోటీలతో పాటు, కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, రోబోటిక్స్ వంటి వర్ధమాన సాంకేతికతలపై సెషన్లు కూడా నిర్వహించారు. హైదరాబాదు నలుమూలల నుంచి 25 కళాశాలలకు చెందిన పలు బృందాలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమం విజ్ఞాన వినిమయం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో పరస్పర సహకారానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించింది. తద్వారా ఆవిష్కరణలను, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించాలనే గీతం యొక్క నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేసింది. బుధవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.







printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..